మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

**Form C-1**

**Declaration about criminal cases**

(As per the judgment Dt. 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil ) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **RAKESH ANUGULA**
H.No. 2-8-345/2, NGO's Colony,
Beside Balayya Hotel,
Hanumakonda-506009.

Name of political party : **BHARAT RASHTRA SAMITHI**
Name of election : **BY ELECTION TO TSLC**
Name of Constituency : **WARANGAL-KHAMMAM-NALGONDA GRADUATES' CONSTITUENCY**

I, **RAKESH ANUGULA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| SI No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section (s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1) | IIIrd Addl. JFCM, Hanu-makonda | Cr. No. 512/2023 | Summons | Sec. 143, 147, 148, 452, 535 R/w 149 of IPC Allegation of forming un-lawful assembly with an in-tention to house trespass and assault to deter a public ser-vant from discharg-ing of his duty |
| 2) | Principal JFCM, Hanu-makonda | Cr. No. 258/2018 | Summons | Sec. 188 of IPC Allegation of dis-obedience to an order lawfully prom-ulgated by a public servant |
| 3) | Judl. First Class Magis-trate, Huzur Nagar | Cr. No. 20/2021 | Summons | Sec. 143, 144, 147, 148, 323 R/w 149 IPC Allegation of forming un-lawful assembly with an in-tention to causing hurt to deter a public servant from de-scharging of his duty |
| 4) | Not Applicable | Cr. No. 6/2022 | Summons | Sec. 153, 500, 505(2) & 506 of IPC Allegation of defamation making false statement, ru-mour etc., circulated with intend to cause mutiny or offence against the public peace and criminal intimidation |
| 5) | Not Applicable | Cr. No. 1/2021 | Summons | Sec. 341, 447, 143, R/w 149 of IPC Alle-gation of forming un-lawful assembly, and cunducted dharna in front of KMC and obstructed em-ployee in entering into KMC, Warangal |
| 6) | IIIrd Addl. JFCM, Karimnagar | Cr. No. 7/2022 | Summons | Sec. 188 IPC and Sec. 51 (B) of Disas-ter Management Act. Allegation of disobe-dience to an order lawful promulgated by a public servant and refuse to com-ply with any direc-tion given by or on behalf of the Central Government |

**(B) Details about cases of conviction for criminal offences**

| SI No. | Name of Court & date(s) of order(s) | Description of offences(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | Junior civil court Warangal-I | U/S 143, 149, 188, 341, 504, 506 Alle-gation of defama-tion, making false statement, rumor etc., circulation with intend to cause mutiny or offence against the public peace and criminal intimidation | Rs. 1500/- Fine Imposed and paid |

Sd/-
**RAKESH ANUGULA**

# ఉద్యోగులు కుతకుత!

మొదటిపేజీ తరువాయి...

అని నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరిస్తున్నారని వాపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో తామిచ్చిన వినతులు సంబంధిత శాఖలకు చేరేవని, ఉన్నతాధికారులు సమావేశాలు నిర్వహించేవారని, ఇప్పుడా పరిస్థితే లేదని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం సీఎంకు, మంత్రులకు సమర్పించిన వినతిపత్రాలు ఎక్కడికి వెళ్తున్నాయో అర్థమే కావడం లేదని చెప్తున్నారు. అసలు మంత్రులు తామేం చెప్తున్నామో కూడా వినకుండానే 'ఓకే.. చూద్దాం.. చేద్దాం' అంటూ కాగితాలను పారేస్తున్నారని అంటున్నారు. బదిలీల విషయంలో ప్రభుత్వానికి ఒక విధానమంటూ లేకుండాపోయిందని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇక విద్యాశాఖ విషయానికి వస్తే అప్పటికప్పుడు 317 జీవోపై మంత్రివర్గ ఉపసంఘాన్ని అయితే వేశారు కానీ, దానిపై ఏం చేయబోతున్నారో అన్నదానిపై సర్కారుకు ఇంకా స్పష్టత రాలేదని ఉపాధ్యాయ సంఘాలు ధ్వజమెత్తుతున్నాయి. మొత్తానికి రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి ఆరు నెలలు కావస్తున్నా ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉన్న హామీల్లో తక్షణం పరిష్కరించగలిగిన వాటినైనా అమలు చేయడం లేదని ఉద్యోగ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### రిటైర్మెంట్ బెనిఫిట్స్‌పై పీటముడి

పదవీ విరమణ చేసే ఉద్యోగులకు రావాల్సిన అన్నిరకాల సౌకర్యాలు చెల్లించే విషయంలో సర్కారుకు స్పష్టత లేదనే వాదన వినిపిస్తున్నది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అన్నిరకాల ఉద్యోగుల పదవీ విరమణ వయసును 58 ఏండ్ల నుంచి 61 (2021 మార్చి 31 నుంచి 2024 మార్చి 30తో ఆ గడువు పూర్తి) ఏండ్లకు పొడిగించిన విషయం తెలిసిందే. అంటే ఈ సంవత్సరం మార్చి 31 నుంచి రాష్ట్రంలో ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్నారు. ఉద్యోగ విరమణ సమయంలో ప్రభుత్వం చెల్లించాల్సిన చెల్లింపులు చేయడమే లేదు. దీంతో ఈ ప్రభుత్వానికి ఉద్యోగుల పదవీ విరమణ అంశంలో కార్యాచరణ లోపించిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే వివిధ విభాగాల ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు చెల్లించాల్సి ఉండగా, దానికి పదవీ విరమణ ఉద్యోగుల బెనిఫిట్స్ అంశం అదనం.

### కేసీఆర్ విడుదల చేసిన డీఏ పెండింగ్

దేవుడు కరుణించినా గుడిలో పూజారి కనికరించలేదన్న చందంగా మారింది ఈ పరిస్థితి. గత ప్రభుత్వ హయాంలో సీఎంగా కేసీఆర్ విడుదల చేసిన డీఏను చెల్లించడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి మనసొప్పడం లేదని ఉద్యోగులు, పెన్షనర్లు మండిపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ మంత్రివర్గం డీఏ చెల్లించాలని నిర్ణయం తీసుకున్నది. ఎన్నికల సంఘం అనుమతి కోరితే ఎన్నికల అనంతరం చెల్లించుకోవచ్చని ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయి పార్లమెంట్ ఎన్నికలు అయిపోయినా ఆ డీఏను చెల్లించేందుకు కాంగ్రెస్ సర్కారుకు చేతులు రావడం లేదని ఆయా వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

### ఐదు డీఏల్లో నాలుగు అటేనా?

కాంగ్రెస్ మ్యానిఫెస్టో తయారు చేసేనాటికి పెండింగ్‌లో మూడు డీఏలు ఇవ్వాల్సి ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై గత మార్చిలో సీఎం రేవంత్‌రెడ్డికి ఉద్యోగ సంఘాలు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసేనాటికి ఆ పెండింగ్ డీఏల సంఖ్య నాలుగుకు చేరింది. అనంతరం పార్లమెంట్ ఎన్నికలు పూర్తయి.. జూలై వస్తే ఆ డీఏల సంఖ్య ఐదు అవుతుంది. అయితే ఇటీవల తనను కలిసిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులతో ఓ కీలక నేత వ్యాఖ్యలు ఆయా వర్గాల్లో ఆందోళన కలిగిస్తున్నది. 'జూలై వస్తే 5 డీఏలు చెల్లించాల్సి ఉంటుంది. దాంతో సర్కారు ఖజానాకు పెద్ద దెబ్బ తప్పదు. మధ్యేమార్గంగా పెండింగ్ డీఏల్లో ఒక్కటి చెల్లించి నాలుగింటిని ఎత్తేసి ఫిట్‌మెంట్‌ను పెంచితే ఎట్లా ఉంటుంది? అనే విషయాన్ని కూడా పరిశీలిస్తున్నాం' అని పేర్కొన్నట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. అదే గనక జరిగితే ఉద్యోగుల్లో సర్కారుకు చెడ్డ పేరు వస్తుందనే వాదనను మరో కీలకనేత వాదించినట్టు సమాచారం.



### పీఆర్సీ గడువు పూర్తయినా ఉలుకు పలుకు కరువు!

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎన్ శివశంకర్ చైర్మన్‌గా నియమితులైన రెండో వేతన సవరణ సంఘం గడువు పూర్తయింది. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నిరుడు అక్టోబర్ 2న పీఆర్సీ కమిటీని నియమించింది. ఈ ఏడాది ఏప్రిల్‌తో ఈ కమిటీ గడువు పూర్తయింది. 6 నెలల్లో కమిటీ నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నది. రాష్ట్ర రెవెన్యూ వృద్ధిరేటు, అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రస్తుతం, భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడులను దృష్టిలో పెట్టుకొని వేతన సవరణ సిఫార్సులతో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది. వివిధ ఉద్యోగ సంఘాలు, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు తమ వినతులను కమిటీకి ఇప్పటికీ నివేదిస్తూనే ఉన్నారు. కమిటీ కాలపరిమితి పూర్తయిన నేపథ్యంలో ఆ కమిటీ కాలపరిమితిని పొడిగిస్తారా? లేక ఇప్పటివరకు స్వీకరించిన వినతులను, నియమిత మార్గదర్శకాల ఆధారంగా సర్కారుకు సిఫారసులు చేయనున్నదా? అన్నదానిపై ఉద్యోగుల్లో అనుమానాలు రేకెత్తుతున్నాయి.

### కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఆంతర్యమేమిటి?

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను సరిగా చదవలేదని, ఒకవేళ చదివినా అందులోని లోగుట్టును అర్థం చేసుకోలేదని ఆ పార్టీకి చెందిన కీలక నేత ఒకరు తమ అనుకూల ఉద్యోగసంఘం నేతతో పేర్కొన్నట్టు తెలిసింది. మ్యానిఫెస్టోలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీని ప్రకటించి, ఆ కమిటీ ఇచ్చే సిఫార్సులను ఆర్నెల్లల్లో అమలు చేస్తామని చెప్పాం కానీ, ప్రస్తుతం ఉన్న పీఆర్సీ ఇచ్చే ప్రతిపాదనలు అమలు చేస్తామని కాదు కదా? అని సదరు నేత ఆ ఉద్యోగ సంఘం నేతతో పేర్కొన్నారని చెప్తున్నారు. అదే నిజమైతే ప్రస్తుతం ఉన్న కమిటీకి ఇచ్చే వినతులు, సుదీర్ఘ కసరత్తు అనంతరం కమిటీ సర్కారుకు చేసే ప్రతిపాదనలు బుట్టదాఖలేనా? అన్న అనుమానాలు ఆయా వర్గాల్లో వ్యక్తం అవుతున్నాయి.

### ఆ మ్యానిఫెస్టోలో అసలేమున్నది?

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలతోపాటు పెన్షనర్లు మండిపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుతో 11 క్యాటగిరీలుగా ప్రభుత్వ/ప్రయివేట్ ఉద్యోగుల సంక్షేమాన్ని తన మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలు ఈ విధంగా ఉన్నాయి.

- ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను తక్షణం చెల్లిస్తాం.
- ఉద్యోగులందరికీ మొదటి తేదీన వేతనాలు అందిస్తాం. సప్లిమెంటరీ బిల్లులను 15 పనిదినాల్లో చెల్లిస్తాం.
- ప్రస్తుతం ఉన్న సీపీఎస్ (కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ (ఓపీఎస్) విధానాన్ని అమలు చేస్తాం.
- ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇచ్చే డీఏను సకాలంలో ప్రకటించి బకాయిలను నేరుగా చెల్లిస్తాం.
- జీవో 317ను సమీక్షించి బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తాం. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదిలీలను (ట్రాన్స్‌ఫర్ క్యాలెండర్) ఏటా వేసవిలో చేపడతాం.
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే కొత్త పీఆర్సీని ప్రకటించి 6 నెలల్లోపు సిఫార్సులను అమలుచేస్తాం. ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌తో అన్ని రకాల జబ్బులకు, అన్ని దవాఖానలలో వైద్యం అందించే విధంగా హెల్త్ కార్డులను జారీ చేస్తాం.
- ఫీల్డ్ అసిస్టెంట్లకు, ఆశా వర్కర్లకు, ఐకేపీ, ఉపాధి హామీ ఉద్యోగులకు తక్షణమే వేతనాలను పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తాం.
- అర్బన్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ కింద 150 రోజులకు పొడిగిస్తూ కనీస వేతనాన్ని రూ.350కి పెంచుతాం.

### నో అపాయింట్‌మెంట్

ఈ ప్రభుత్వానికి ఉన్న విజన్ ఏమిటో అర్థం కావడం లేదని ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆరోపిస్తున్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు సిస్టమ్ అంతా వేరే ఉండె. కనీసం వారు (కేసీఆర్) పిలిచిన వారైనా లోపలికి వెళ్లి ఏదైనా చెప్తే నోట్ చేసుకునేది.. ఆ తర్వాత ఎవరో ఒకరు ఫాలోఅప్ చేసేవారు. ఇప్పుడు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. నో అపాయింట్‌మెంట్ అట.. ఈ సిస్టం ఏందో అర్థమే కావడం లేదు. మేమైతే అన్ హ్యాపీగా ఉన్నాం' అని పేరు చెప్పడానికి నిరాకరించిన ఒక ఉద్యోగ సంఘం నాయకుడు వాపోయారు. సీఎం దగ్గరికి పోదామంటే అదటు.. ఇదిటు అన్నట్టే తయారైందని సదరు నేత పేర్కొన్నారు. తీరా అతికష్టం మీద సీఎంను కలిసి వినతిపత్రం ఇస్తే కనీసం చదవనన్నా చదవడం లేదని, వాటిని చూడకపోతే ఎట్లా అని ఆయన వాపోతున్నారు. తాము ఇచ్చిన వినతిపత్రం శాఖల వారీగానైనా సెక్షన్‌కు అయినా పోవాలి కదా.. అదీ జరగడం లేదని ఉద్యోగులు దిగులు చెందుతున్నారు. గతంలో తాము వినతిపత్రం ఇస్తే దానిపై స్పందన ఉండేదని, కనీసం సంబంధిత శాఖ సెక్షన్ అధికారిని వాకబు చేస్తే తమ అర్జీ వచ్చిందని చెప్పేవాళ్లు.. ఇప్పుడా పరిస్థితి ఎక్కడుంది? అని వాపోతున్నారు.

> ### ఉద్యోగ వర్గాలను వంచించిన సర్కారు
>
> రాష్ట్రంలో అన్నివర్గాలను వంచించడమే కాంగ్రెస్ ఎజెండాగా పెట్టుకున్నది. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ వర్గాల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధే లేదు. డీఏ చెల్లింపు విషయంలో ప్రభుత్వ వైఖరి దారుణం. గత ప్రభుత్వం నిర్ణయం మేరకు ఎన్నికల తర్వాత ఇవ్వొచ్చని ఎన్నికల కమిషన్ స్పష్టంగా చెప్పినా ఈ ప్రభుత్వం ఇవ్వలేదు. ఇప్పటికి నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు లేవు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారి ఉపాధ్యాయులపై పోలీసులు లాఠీ చార్జి చేశారు. అధికారంలోకి రావడమే పరమావధిగా అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వాటి అమలులో చిత్తశుద్ధి చూపడం లేదు.
>
> **- దేవీప్రసాద్, మాజీ అధ్యక్షుడు, టీఎన్జీవో సెంట్రల్ యూనియన్**

### మ్యానిఫెస్టో కమిటీ నవ్వులపాలు

కాంగ్రెస్ ప్రభుత్వంలో జవాబుదారీతనం లోపించిందని ఉద్యోగ, పెన్షనర్లు ఆరోపిస్తున్నారు. 'కాంగ్రెస్‌కు సపోర్ట్ చేసినం. గొప్ప మ్యానిఫెస్టో పెట్టిరి. అందులో ఒక్కటన్నా అటెండ్ చేసిండ్లా సార్ అంటే నవ్వుతున్నడు' అని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గురించి పేరు చెప్పడానికి నిరాకరించిన పెన్షనర్ సంఘం నాయకుడొకరు పేర్కొన్నారు పైగా 'సిచ్యుయేషన్ బాగాలేదండి.. రైతులు, మహిళలు, చేనేత వర్గాలు ఇలా అనేకవర్గాల సమస్యలు ఉన్నాయి. మీరే చూస్తున్నారుగా' అంటూ మంత్రి బదులిస్తున్నారని సదరు నేత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్నివర్గాలకు న్యాయం చేయాల్సిందేనని, కానీ తమకు అన్యాయం చేయొద్దని సదరు నేత పేర్కొనడం గమనార్హం.

# 'క్యాబినెట్' హంగామా

మొదటిపేజీ తరువాయి...

క్యాబినెట్ భేటీలో చర్చించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. క్యాబినెట్ భేటీ వాయిదా పడటంతో ఇవేవీ చర్చించలేదని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఈసీ నుంచి అనుమతి ఎప్పుడు వస్తే.. అప్పుడే క్యాబినెట్ భేటీ జరపాలని సీఎం నిర్ణయించారు. సోమవారం లోపు ఈసీ నుంచి అనుమతి రాకపోతే, అవసరమైతే మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి అనుమతి కోరుతామని పేర్కొన్నారు.

### ముగ్గురు మంత్రులు లేకుండానే...

ఉమ్మడి వరంగల్-నల్లగొండ-ఖమ్మం జిల్లాకు చెందిన గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఉప ఎన్నిక ఈ నెల 27న జరగనున్న నేపథ్యంలో కేవలం ప్రచారం కోసమే క్యాబినెట్ భేటీ అంటూ హంగామా చేశారని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో కీలకమైన మంత్రివర్గ సమావేశానికి ఎన్నికల సంఘం ఏ విధంగా అనుమతిస్తుందని భావించారని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. క్యాబినెట్‌లో తీసుకునే నిర్ణయాలు గ్రాడ్యుయేట్ నియెజకవర్గ ఓటర్ల మీద ప్రభావం చూపుతాయని, ఈ అనుమనాలు సహజంగానే ఎన్నికల సంఘానికి కూడా వస్తాయని అంటున్నారు. ఇవేమీ తెలియదన్నట్టుగా క్యాబినెట్ మీటింగ్ అంటూ ప్రచార ఆర్భాటం, హడావుడి చేశారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సాధారణంగా క్యాబినెట్ ఎజెండాను ముందుగానే లీక్ చెయ్యరు. కానీ, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తన అనుకూల మీడియాకు లీక్‌లు ఇచ్చి ఎజెండాను ప్రముఖంగా ప్రసారం, ప్రచురితం అయ్యేవిధంగా చూసుకున్నదని చెప్తున్నారు. ఎన్నికల కమిషన్ అనుమతి పొందక ముందే క్యాబినెట్ సమావేశానికి ఏర్పాట్లు చేసి, ఏకంగా ముఖ్యమంత్రే సరియైన సమయానికి రాలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మంత్రివర్గ సమావేశానికి రావాల్సిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సచివాలయానికి రాలేదు. శనివారం మధ్యాహ్నం మంత్రివర్గ సమావేశం ఉంటుందని ముందుగా ప్రకటించినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మధ్యాహ్నం 4 గంటల తర్వాత సచివాలయానికి వచ్చారు. సాయంత్రం 7 గంటలకు సచివాలయం నుంచి వెళ్లిపోయారు. సచివాలయంలో సీఎం నీటిపారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. వీటన్నింటిని విశ్లేషించిన పరిశీలకులు క్యాబినెట్ పేరుతో ఎన్నికల స్టంట్ నడిపించారని వ్యాఖ్యానిస్తున్నారు.

# 'కల్యాణలక్ష్మి'కి 725 కోట్లు

**తులం బంగారంపై స్పష్టత కరువు**
**ఇప్పటికీ రూపొందని మార్గదర్శకాలు**

హైదరాబాద్, మే18 (నమస్తే తెలంగాణ): కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద లబ్ధిదారుల కోసం రూ.725 కోట్లను మంజూరు చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. 2024-25 బడ్జెట్‌లో కేటాయించిన ఆయా నిధులను తాజాగా విడుదల చేసింది. కల్యాణలక్ష్మి పథకం కింద ఆడబిడ్డల పెండ్లి కోసం రూ.1,00,116 నగదుతోపాటు తులం బంగారాన్ని అందిస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అయితే ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలను జారీ చేయలేదు. తులం బంగారం ఇచ్చే విషయమై బీసీ సంక్షేమశాఖ అధికారులు ఇప్పటికే పలు ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించారు. దానిపై ఇప్పటివరకు సర్కారు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ నేపథ్యంలో తులం బంగారం ఎప్పటి నుంచి అమలు చేస్తారో అనే దానిపై స్పష్టత లేకుండా పోయింది.

### బీసీ న్యాయవాదుల కోసం 25 లక్షలు

కులాంతర వివాహాలు చేసుకున్న బీసీలకు ప్రోత్సాహకం అందజేసేందుకు ప్రభుత్వం రూ.2.50 లక్షలను మంజూరు చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. న్యాయవాద వృత్తి చేపట్టిన బీసీలకు అందజేసే సబ్సిడీ కింద 25 లక్షలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతిపత్రం ఇస్తున్న టీఎన్జీవో నాయకులు

# ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన టీఎన్జీవో నాయకులు**

హైదరాబాద్, మే 18 (నమస్తే తెలంగాణ): ఉద్యోగుల, పెన్షనర్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని, డీఏలు విడుదల చేయాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ కోరారు. శనివారం సచివాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. వినతికి సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రికి టీఎన్జీవో పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. టీఎన్జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కే లక్ష్మణ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్, నగరశాఖ ఉపాధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, హైదరాబాద్ ఉపాధ్యక్షుడు శంకర్ తదితరులున్నారు.

### పెన్షనర్లకు నగదు రహిత చికిత్స

పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు అన్ని దవాఖానల్లో నగదు రహిత చికిత్స అందించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహను ఆయన నివాసంలో కలిసి పెన్షనర్స్ జేఏసీ చైర్మన్ కే లక్ష్మయ్య కోరారు. ఈ వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించారని జేఏసీ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. మంత్రిని కలిసిన వారిలో సెక్రెటరీ జనరల్ సుభాకర్‌రావు, కో చైర్మన్లు సూర్యనారాయణ, ఏ రాజేంద్రబాబు, అడిషనల్ సెక్రెటరీ జనరల్ ఎంవీ నరసింగరావు ఉన్నారు.

### పీఆర్సీ కమిటీకి వినతి

సహకారశాఖలోని ఉద్యోగులకు ఇతర శాఖలలోని సమాన కేడర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలను ప్రతిపాదించాలని పీఆర్సీ చైర్మన్ శివశంకర్‌ను సహకార శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం కోరింది. శనివారం బీఆర్‌కేఆర్ భవన్‌లో చైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు.

# బ్రహ్మచారులకు పెన్షన్ ఇస్తేనే ఓటు

**హర్యానాలో అవివాహితుల సంఘం డిమాండ్**

హిసార్, మే 18: బ్రహ్మచారులకు, భార్యను పోగొట్టుకున్న వారికి పింఛన్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చిన పార్టీలకే ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేస్తామని హర్యానాలోని బ్రహ్మచారుల సంఘం స్పష్టం చేసింది. 40 ఏండ్లు దాటిన బ్రహ్మచారులందరూ కలిసి సమస్త అవివాహిత పురుష సమాజం పేరుతో 2022లో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. రాష్ట్రంలోని బ్రహ్మచారులు, భార్యను పోగొట్టుకున్న వారు ఏడు లక్షల మంది సభ్యులుగా ఉన్న ఈ సంఘం వారి తరఫున ఒక ప్రకటన చేస్తూ తమకు తప్పనిసరిగా పింఛన్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసింది. కాగా, 2014 ఎన్నికల్లో వీరు తమకు పెండ్లి కూతురును తెచ్చే వారికే ఓటు వేస్తామని పేర్కొన్నారు. 45-60 ఏండ్ల అవివాహిత స్త్రీ, పురుషులకు రూ.2,750 పెన్షన్ పథకాన్ని హర్యానా ప్రభుత్వం గత ఏడాది ప్రవేశపెట్టింది. అయితే ఒకరిద్దరికి తప్ప తమలో అన్నివిధాలుగా అర్హులైన చాలా మందికి ఈ పథకం అందలేదని బ్రహ్మచారుల సంఘం ఆరోపించింది.